గుమ్మం దిగుతున్న సరోజ పోస్టుమాన్‌ని చూసి ఆగిపోయింది.

కవరొకటి ఆమె చేతిలోపెట్టి వెళ్ళిపోయాడు, పోస్టుమాన్.

కవరు చించకుండానే అదెవరు రాశారో గ్రహించగల్గింది.

తలవని తలంపుగా ఆమె పెదవులమీద చిరునవ్వు వెలిసింది.

కవరుచించి పొడవైన ఉత్తరాన్ని చదవడానికుపక్రమించింది.

'ఏమే సరూ...! ఇంతా తొందరపెట్టి అక్కడే నిలబడిపోయావేం ? ... రా ... టైమయిపోతోంది...'

అంటూ తొందర చేసింది అక్కయ్య విశాల.

సినిమాకి వెళ్ళాలని ఆవేళ ప్రోగ్రాం. సరోజకి సినిమాలుంటే చాలు ఇంకేమీ అక్కర్లేదు. మారిన సినిమాకల్లా వెళ్ళాల్సిందే. బాగుంటే—రెండు మూడుసార్లు చూడాల్సిందే.

సినిమాకని అంత తొందరపడి, తనని తొందరపెట్టి అకస్మాత్తుగా అన్నీ మరచిన సరోజని, సరోజ చేతిలో వుత్తరాన్ని చూస్తూ—నవ్వుతూ దగ్గరికి చేరింది.

'ఎవరు? రజనేనా?' అంది.

రజని ఉత్తరాలు సరోజకి సినిమాలకంటె ఎక్కువ. అది వాళ్ళమ్మకీ, నాన్నకీ, అక్కయ్యకీ అందరికీ తెలుసు.

సరోజ మాట్లాడలేదు. ఉత్తరాన్నే ఏకాగ్రతతో చదువుకుంటున్నది.

పూర్తిగా చదివినగాని ఆమెకి సమాధానం చెప్పలేదు.

'అక్కయ్యా...ఇవ్వాళ రజని మనింటికి వస్తుందట....!'

ఆ వార్తలో తనకి కల్గిన ఆనందాన్ని మాటల్లో గుప్పిస్తూ ఉబ్బి తబ్బిబ్బయిపోయింది సరోజ.

'అవునా...! నిజమే...? రజని మనింటికి వస్తుందా? ఇవ్వాళే...'

అంతకంటె ఎక్కువ ఆశ్చర్యాన్ని ప్రకటించింది విశాల.

'అవునే...ఎలా? సమయానికి నాన్నారు, అమ్మా ఇంట్లో లేరు...ఉన్నది మనమిద్దరమే...రజనికి సరయిన మర్యాద జరుగుతుందో లేదో...? నడునడు...ఆ యేర్పాట్లేవో చూద్దాం...'

"మీరి సినిమా మాటో...?"

'సినిమాలేదు గినిమాలేదు..... ముందు స్టవ్ వెలిగించు ...' అంటూ లోపలికి వురికింది సరోజ.

'పిచ్చిపిల్ల' అని నవ్వుకుంటూ పనిలో నిమగ్నమయింది విశాల.

అక్కయ్య వంటప్రయత్నంలో వుండగా తన గదిలోకి వెళ్ళింది సరోజ.

బీరువా తెరిచి అందులోనుంచి ఒక పెద్ద ఉత్తరాలకట్ట తీసింది. విప్పి, ఆ రోజు వచ్చిన ఉత్తరాన్నికూడా అందులో రేసి మళ్ళీ బీరువాలో పెట్టేసింది.

ఆ క్షణంనుంచి సరోజకి ఏంచెయ్యాలో తోచలేదు. 'రజని వస్తూంది ... రజని వస్తున్నది...' అనే ఆమె స్మరణ.

ఎలా వుంటుందో? ఫోటోలోకంటె అందంగా వుంటుందా? తనకంటె బాగానే వుండివుండాలి. ఏం పనిమీద వస్తున్నదో ఏమో? ఉత్తరం రాసిన రోజే బయలుదేరి వచ్చేస్తున్నది! అంత అర్జెంటుపని ఏమొచ్చిందబ్బా...?'

ఎన్నో ప్రశ్నలు సరోజ తలని వేడెక్కించ సాగాయి.

రజని అనుకోకుండా తన జీవితంలో ప్రవేశించింది. కేవలం ఉత్తరాల ద్వారానే ప్రాణానికి ప్రాణంగా సన్నిహితమైంది రజని. ఇంతకాలంనుంచి ఆమె నామస్మరణంతోనే గడిపింది. ఈ రోజు ప్రత్యక్షం కాబోతున్నది.

ఇలా ఆలోచిస్తున్న ఆమెకి రజని రాసిన మొదటి ఉత్తరం చదవాలనిపించింది. ఆ పుత్తరం నాటి పరిచయానికి—నేటి సాన్నిహిత్యానికి వ్యత్యాసం చూడాలనిపించింది.

ఉత్తరం చేతిలోకి తీసుకుంది.

'ప్రియమైన సరూ...!

ఈ సంబోధన నీకు ఎంతో కొత్తగాను వింతగాను వుంటుంది. ఎవరీమె? ఇంత దగ్గరగా సంబోధిస్తున్న దేవిటి? అని ఆశ్చర్యపడుతూ వుంటావు. నాకు తెలుసు. ఈ పుత్తరాన్ని పూర్తిగా చదువు. నీ ప్రశ్న లన్నింటికీ సమాధానం దొరుకుతుంది. ఇంకా ప్రశ్నలేమైనా మిగిలిపోయి వుంటే నాకు రాయి. సందేహ నివృత్తి చేస్తాను. నన్నేనా? అలా తెల్లబోతావేం? ఇక చదువు—

నా గురించి నీకు అంతగా తెలియక పోవచ్చుగాని నీగురించి నాకు బాగా తెలుసు. సువర్చల అంతా చెప్పింది. సువర్చలా నేనూ చాలా దగ్గర స్నేహితులంలే. సువర్చల ఎప్పుడూ నీ గురించే చెబుతూ వుంటుంది. మాటాడిన అయిదు నిమిషాల్లోనూ మూడు నిమిషాలు నీ గురించే అయివుంటుంది! ఆమె ద్వారానే నువ్వు నాకు పరిచయమయ్యావు. సువర్చల అంతగా ప్రేమిస్తున్న నీలో ఏదో విశేషం వుండకపోదు. సువర్చల మాటల్నిబట్టి నువ్వు నన్ను చాలా ఆకర్షించావు. నీ అంత మంచి దానితో స్నేహంచేసి తీరాలనిపించింది. సువర్చలతో నా అభిప్రాయం చెప్పాను. వెంటనే నీ అడ్రసిచ్చింది. ఆ అడ్రసు సాయంతోనే నీకి ఉత్తరాన్ని రాయగల్గుతున్నాను. మరచా ... సువర్చల, నేనూ గుంటూరులో కలిసి చదువుకున్నాం. ఇప్పుడు నీకు చాలా విషయాలు తెలిసి వుండాలి. గుంటూరులో వున్నప్పుడు నిన్ను నేను మామూలుగా చూశానేగాని, ఒకే క్లాసులో చదువుకున్నవాళ్ళం కాదు. అప్పుడు నాకు సువర్చలతో ఎక్కువ పరిచయంలేదు కూడాను. ఇప్పు డనిపిస్తోంది... అప్పుడు సువర్చలతో ఎందుకు స్నేహంచేశాను కాను? ఇదే అభిలాషతో అప్పుడు నిన్ను ముఖతః పరిచయం చేసుకుని స్నేహం పెంచుకుని వుంటే ఎంత బాగుండేది? ... అని. వింత కోరికే కదూ... ? నాకు నీతో స్నేహం చెయ్యాలనివుంది. వెంటనే జవాబు రాస్తావు కదూ...?

వుంటా ...

నీ

రజని

రజని మొదటి ఉత్తరాన్ని చదివిన రోజున తను ఎంతగా ఆశ్చర్యపోయిందో చెప్ప నలవికాదు. తనేకాదు. ఇంట్లో వాళ్ళంతా ఎంతో ఆశ్చర్యపడ్డారు.

తాము గుంటూరులో వున్నది నిజమే. అక్కడ తను చదువుకున్నమాటా వాస్తవమే. ఈ సువర్చల ఎవరు? ఈ రజని ఎవరు? ఇవే తనకి, ఇంట్లో వాళ్ళకి తెగని ప్రశ్నలు.

తన గురించి అంతగా తెలిసిన సువర్చల లెవరున్నారు? ఎవరూ లేరే! ఎప్పుడూ తననిగురించి మాట్లాడే ఈ సువర్చల ఎవరై వుంటారు? అని వింత తల్లబడ్డలు చేసుకున్నా సమాధానం రాలేదు.

అదే విషయం తన ఉత్తరంలో రాసింది.

దానికి సమాధానం రజని దగ్గరనుంచి చాలా ఎక్కువ కాయితాలతోనే వచ్చింది. సువర్చల గురించి తమ స్నేహం గురించి ఎంతెంతగానో రాసింది. కాని... అందులో తనకి కావలసిన సమాధానం లేదు. ప్రసక్తిని మరొకవిధంగా మరల్చుతూ—ఆర్ట్ గురించి, ఆర్టిస్టుల గురించి ఎక్కువ రాసింది. తన పెయింటింగ్స్ పత్రికల్లో పడుతుంటాయని రాసింది. సువర్చలకీ పెయింటింగ్ మీదున్న అభిరుచితో ముడిపెట్టి ఉత్తరం అదొకరకంగా రాసింది.

తనకీ పెయింటింగ్ చెయ్యడమన్నా, బొమ్మలు గియ్యడమన్నా ఎంతో సరదా. అంత సరదావున్న మిత్రురాలు ఒకర్తె దొరికినందుకు తను సంతోషించింది. కాని ...సువర్చల జ్ఞాపకం వచ్చినప్పుడుమాత్రం తమ మైత్రిలో ఏదో 'వెలితి' అనిపించేది.

ఉత్తరాల ద్వారానే తర్వాత్తర్వాత ఎంతో సన్నిహితులై పోయారిద్దరూ. ఈ నాటికీ సువర్చలసంగతి తనలో మెదుల్తూ వుంటుంది. 'ఎవరీ సువర్చల?' అని. మొదట్లో తనురాసిన ఉత్తరాలన్నింటిలోనూ వరసగా సువర్చల సంగతి ఎత్తింది. రజని దగ్గరుంచి వచ్చిన ఉత్తరాల్లో కూడా సువర్చల సంగతి వుండేది. కాని రజని రాతలో ఏం వుందోగాని ... చదువుతున్నంతసేపూ ఎంతో హాయిగా వుండేది. తన ప్రశ్నకి సమాధానం దొరక్కపోయినా కోపం వచ్చేదికాదు తనకి. ఉత్తరాలద్వారా అంత చక్కని స్నేహం లభించినందుకు మురిసిపోతూ రానురాను సువర్చల సంగతి పూర్తిగా మరచిపో ప్రయత్నించింది.

ఇప్పాళ రజని రానున్నది. సువర్చల గురించి తప్పక తెలుసుకోవాలి అనుకున్నది.

రజని రాసిన ఉత్తరంలో తన ఫోటో పంపమని రాసింది. తనూ రజని ఫోటో కోరింది. అబ్బే...వెంటనే పంపిస్తేనా? వట్టి మొండిఘటం! అప్పుడు పనిగట్టుకుని నాన్నారితో స్టూడియోకివెళ్ళి ఫోటో తీయించుకుని పంపింది. తను పంపిన రెండు మూడు వారాలకి రజని ఫోటో కూడా వచ్చింది.

లిట్‌క్విజ్ నెం. 40–18 క్లూలు

1. మానవుడు తనలో అత్యంత మహాశక్తులను గుప్తమై యున్న బుద్ధులను గలిగి యున్నాడు గాని నిజంగా వాటిని గురించి ఏవిధమైన ధారణ / సూచన ఏమాత్రం కలిగియుండ లేదు.

2. సభ్యతాభివృద్ధికోసం ప్రజల మధ్య ఐకమత్య / సంపర్క సంయుత విధిగా సర్వదా ఆవశ్యకమై యున్నది.

3. ఆంగ్లేయ భాష ద్వారా శిక్షణ నిస్సంశయంగా మనలో అనేక పోరాటములకు / చెరుపులకు కారణమై యున్నది.

4. సంకుచిత / వివేచన లేకుండా ఆనందంగా జీవించే మానవుని జీవితం దీర్ఘవ్యాధి పీడితం.

5. జనులు అత్యంత సభ్యులై యుండవచ్చును గాని అత్యంత సుసాంస్కృతికులు / వికసిత జ్ఞానులు అయివుండక పోవచ్చును.

6. వివేక శాలురికి, జీవితం ప్రకాశమానం మరియు ప్రసన్నత/జ్ఞాన అన్వేషణ మరియు సఫలసిద్ధి.భోగం మరియు తీర్థయాత్ర రెండున్ను గలవు.

7. నిజమైన, లోకతంత్రం/జనతాహితం యదార్థములను అణచివేయరాదు ఎంత అప్రియమైనదైనా సరే.

8. హృదయాధికారం పరిపూర్ణం, బుద్ధి సామర్థ్యమైనది/ఉత్కృష్టమైనది అయినప్పటికీ తగ్గు స్థానమునే అధిష్ఠించవలెను.

9. విశ్వవ్యాప్త సమానత / నైతికత యొక్క ఆవరణలు బాహ్యమున విశ్వవ్యాప్త స్థవస్థ లేదు.

10. స్వాతంత్ర్యం / జ్ఞానం కొరకు మానవుని అన్వేషణ యందు వివేకం ముఖ్యపాత్రను నిర్వహించవలసి యున్నదని అంగీకరించుటకు జ్ఞానం గల ఏ మానవుడున్ను సంకోచించడు.

11. జీవితమందలి దుఃఖములు మరియు కఠిన వేదనల మధ్య సహాస హాస/ప్రకాశక్షణములుగలవు.

12. ప్రతి మానవుని యందును ఈశ్వరుడున్న యెడల సహజంగా ప్రతిఒక్కరూ ఉదారులై స్వతంత్రులై యుండవలసి వుంటుంది.

13. న్యాయ ప్రయత్నం మీకు ప్రతి వ్యక్తి యొక్క స్వాతంత్ర్య / జీవిత హక్కును గుర్తించ గలిగిస్తుంది.

14. ధనం మరియు ఆనందం / అధికారం కోసం మన ఆశలకు అంతులేదు. మరి ఆ వృద్ధి అఖిలంభించు కొంటీ కలుగుతుంటుంది.

15. గౌరవము/విశేషాధిక్యతా లోనంగల వ్యక్తి లాని కలిగియున్న వారి పట్ల ద్వేషం గలిగియుండును.

16. జ్ఞాన హీనమైన వంపు, భక్తి, గృడ్డివి మరియు త్యాగం/ సేవలేనిదే వ్యర్థం.

17. ఎచ్చోటను మనశ్శాంతిగాని లేక, సుబద్ధి/ సురక్ష గాని లేదు.

18. మనుష్యుడు ప్రస్తుత శకమందు పూర్వం ఎప్పుడూ ఉండనంత చాలా ఎక్కువ. వివేకియై/ శీఘ్ర గ్రహణ మరియు సహన శీలుడై యున్నాడు.

No. 40: 18 CLUES

1. Man has within himself tremendous powers and latent faculties of which he has really never had any **Conception / Intimation.**
2. A necessary prerequisite in the progress of civilization has always been the **Concord / Contact** between peoples.
3. Education through the medium of English, has doubtless been responsible for several **Conflicts / Evils** in our midst.
4. To the man who enjoys without **Contentment / Disernment** life is a long disease.
5. A people may be highly civilized but may not be as highl y **Cultured / Developed.**
6. Life is both light and **Delight / Learning** to the discerner, pursuit and attainment, pleasure and pilgrimage.
7. True **Democracy / History** must not suppress facts, however unpalatab e.
8. The heart's sway is absolute: the head, **Efficient / Excellent** though it is, must take a subordinate place.
9. There is no universa order outside the pale or universal **Equality / Morality.**
10. No man of sense will hesitate to agree that reason has a vital role to play in man's search for **Freedo n Wisdom.**
11. Even in the midst of miseries and bitter agonies of life there exist moments of **Laughter / Light.**
12. If God is there in every man, then every one has got to be **Liberal / Liberated** as a matter of course
13. Love of justice will lead you to recognize every person's right to **Liberty / Life.**
14. There is no end to our desire for possessions and **Pleasure / Power** and it grows by what it feeds on.
15. A person who lacks **Prestige / Privilege** may bear prejudice against one who enjoys it
16. Love and devotion are blind without wisdom and useless without **Sacrifice / Service.**
17. There is no rest or **Sanity Security** anywhere.
18. Man in the present age is far more **Sensible / Sensitive** and tolerant than he ever was in the past.

గమనిక: పై క్లూలు భారతీయ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ పేజీలో ప్రచురించబడును.

మనసులో మనసు

ఏమంత అందంగా వుండకపోయినా, అనాకారి మాత్రంకాదు. చూపులో ఏదో ఆకర్షణశక్తి గుంజాతున్నట్టుగా వుంటుంది! ఉత్తరాల్లోనే తనని ఆకర్షించిన రూపం అది. ఆమె ఫోటోకి ఫ్రేముకట్టించి భద్రంగా దాచింది. రోజూ ఏదో ఒక సమయంలో ఆ ఫోటోని చూడకుండా తను వుండలేదు!

'ఏమే...ఏం చేస్తున్నావ్...? డబ్బాలో సేమ్యాలుంటాయ్... కొంచెం నేయించు...'

అంటూ పిలిచింది అక్కయ్య.

అక్కయ్య పిలుపుతో పుత్తరాల కట్ట అక్కడే వుంచి, ఆలోచనకి స్వస్తి చెప్పి వంట గదివైపు దారి తీసింది.

రెండు మూడు రకాలయిన పిండివంటలు, పాయసమూ తయారుచేసి రజని కోసం ఎదురు చూడడం మొదలు పెట్టారు అక్కా చెల్లెళ్లిద్దరూ.

తను వేసిన పెయింటింగ్స్, బొమ్మలూ అవీ రజని రాగానే చూపించాలనే కుతూహలంతో వాటిని భద్రపరిచింది సరోజ.

ముక్కూ మొహం తెలీని మనిషితో ఇంత గాఢమైన స్నేహం ఏర్పడడానికి ఏదో పూర్వజన్మ సుకృత ముండి వుండాలని, లేకపోతే ఒక్క సంవత్సరంలో ఇంతగా ఆత్మీయులు కాలేరని సుజాత అనుకుంటున్నది. ఈ విషయాన్ని రజనికి చాలాసార్లు రాసింది కూడాను.

అసలు ముఖాముఖీ కలుసుకోగల అవకాశం వస్తుందా? అని అనుకునేది తను. అలాంటిది 'ఈరోజు ఆ అవకాశం కలుగబోతున్నది' అని అనుకున్నప్పుడు ఆమె మనసు సంతోషంతో పరవళ్లు తొక్కింది.

సంవత్సరం నుంచి ఆమెను చూసే అవకాశం లేక పోయినా, సంవత్సరమూ గిర్రున తిరిగిపోయింది. కొద్ది సేపటిలో రజనిని చూడబోతున్నా, ఆ ఎదురు చూడడంలో ఎన్నో సంవత్సరాలు దొర్లిపోతున్నట్టుగా అనిపించసాగింది!

వెల్లెబు కొలుగాలిన పిల్లిలా వీధి గుమ్మంలో నుంచి ఇంటోల్కి, ఇటోల్నుంచి వీధి గుమ్మంలోకి తిరుగుతూంటే, విశాల డైనింగు టేబుల్ మీద అన్నీ సర్దడం ప్రారంభించింది. అలా సర్దుతూ మధ్య మధ్యలో 'ఇంకా రాలేదూ? ఇంకా రాలేదూ?' అంటూ ప్రశ్నిస్తూవుంది.

మనసులో మనసు

రజని ఒక్క సరోజతోనే స్నేహం చెయ్యాలని వాంఛించినా, రజనికి సరోజ ఇంట్లో వాళ్లంతా స్నేహితులైపోయారు. సరోజ రజని ఉత్తరాలకి ఎంతగా ఎదురు చూసేదో, అంతగానూ ఇంట్లోవాళ్లు ఎదురుచూసేవారు!

రజని గురించి ఇంట్లో చర్చించుకోని రోజంటూ వుండదు. ఎక్కడి పోయిందా బాదు! ఎక్కడి అనకావల్లి! ఇంట్లో వాళ్లందరికీ ఈ స్నేహం విచిత్రంగా కన్పించినా రజని మొదటి ఉత్తరం వచ్చింది లగాయితూ సరోజకి ఇంట్లో ఒక ప్రత్యేకస్థానం లభించింది. తండ్రీ తల్లీ కూడా ఆమెని ప్రత్యేక గౌరవంతో చూసేవారు. విశాల ఒకోసారి లోలోపల ఈర్ష్యచెందినా, అసహనాన్ని మాత్రం కనబరచేదికాదు. చెల్లెలంటే వున్న ప్రేమ చొప్పున ఆమె అదృష్టానికి తను కూడా పొంగిపోయేది.

రజని వస్తున్నదంటే విశాలకి కూడా ఎంతో ఆనందంగా వుంది. ఎదురు చూస్తూనే వుంది.

సాయంత్రం అయిదయింది ... ఆరయింది...ఆరున్నరయింది. ఎక్కడా రజని జాడ లేదు.

గంటలూ నిమిషాలు లెక్కపెడుతున్న కొద్దీ సరోజలో ఆత్రుత అనుమడించసాగింది. రజని దర్శనంకోసం తహతహ ఎక్కువవడం మొదలెట్టింది.

కను చీకటిపడి ముదురుతున్న సమయంలో రోడ్డుమీద మామూలుగా తిరిగే వాళ్లుతప్ప మరే కొత్త ముఖమూ కనిపించడంలేదు. 'ఇదిగో వస్తుంది...ఇదిగో వస్తుంది...' అనుకుంటూ గుమ్మంలో నుంచుని రోడ్డుని వెదకడం మొదలు పెట్టారు అక్కాచెల్లెళ్లిద్దరూ.

రోడ్డుకు చివరి మొగలో 'కళ్లజోడబ్బాయి' కనిపించాడు సరోజకి.

ఏం కుర్రాడోగాని, రోజూ తను కాలేజీకి వెళ్లివస్తూన్నప్పుడల్లా దారి కాస్తుంటాడు. అతను తనతో మాట్లాడాలని తాపత్రయపడుతూ వుండడం ఎంతోకాలంగా కనపడుతూనే వుంది.

ఈ అల్లరి గుణం తప్పితే కుర్రాడు బాగానే వుంటాడు. తనని అల్లరి పెట్టనంతవరకు ఫరవాలేదు. ఎప్పుడన్నా ఏదన్నా కొడవ చేస్తే మాత్రం నాన్నారితో తప్పకుండా చెప్పెయ్యాలి. అబ్బాయి ఆటకట్టించెయ్యాలి.

ఉన్నట్టుంటాడు. కొన్నాళ్లు మాయమవుతుంటాడు. అతను వూళ్లో వున్నంత కాలం తనకి ఏదోలావుంటుంది. ప్రీగా తిరగడానికిగాని, సరదాగా కాలేజీకి వెళ్లడానికిగాని వీలయేదికాదు. అతను కనిపించని రోజుల్లో హాయిగా తిరగగ్గల్గుతుంది.

ఈ మధ్య చాల రోజులుగా కనిపించడం లేదు. ఏదో వూరెళ్లుంటాడు. ఇదిగో ఇవ్వాళ మళ్లీ తగులుకున్నాడు కాబోలు, బీటు కాస్తున్నాడు.

ఇలా వూరుకుంటే లాభంలేదు. ఎప్పుడో ఒకసారి నాన్నారితో చెప్పెయ్యాలి.

అతనేం చేస్తున్నాడని చెప్తుంది? తనని చూడడం తప్పని, కళ్లు కుట్టేసుకోమని,నాన్నగారుమాత్రం ఎలా దండిస్తారు?

కళ్లజోడబ్బాయి కనిపించి రజని ఆలోచనని చాటు పరచినందుకు విసుక్కుంది.

రజని ఇంకా రాలేదేమో!?

ఉత్తరంలో తప్పు చదవలేదు కదా!

'అక్కయ్యా ఉత్తరం ఇటులేవే...' అంటూమనుకుని అక్కయ్య వంక తిరిగింది.

అక్కయ్య ఆ పుత్తరాన్నే అప్పుడు చదువుతూవుంది.

'టైము ఇవ్వలేదు. రేపటికి వస్తూ వుండాలి. అప్పుడే ఏడు కావొస్తూంది.' అంటూ ఉత్తరాన్ని సరోజ చేతి కిచ్చింది.

ఉత్తరాన్ని మరోసారి చదువుకుని రోడ్డు కేసి చూసింది సరోజ.

కళ్లజోడబ్బాయి తప్పితే రోడ్డుమీద ఎవరూ కనిపించడంలేదు.

కళ్లజోడబ్బాయి కదిలాడు. ఇటే వస్తున్నాడు.

ఛీ...వీడికిదేంపని? ... బొత్తిగా బుద్ధి లేకుండా? తనని చూడడం తప్పితే వేరే పనిలేదా వీడికి? అనుకుంది.

'నా కాకలేస్తోందే... నేను అన్నం తినేస్తాను గాని...నువ్వు కాస్సేపాగి చూడు...' అంటూ లోపలికి వెళ్లింది విశాల.

అతను తమ యింటివేపే వస్తున్నాడు. ఇదివరకు అంత ధయిర్యంగా వచ్చేవాడు కాడు. ఇదేమిటి? సూటిగా ఇటే వస్తున్నాడు. వచ్చి ఏమైనా అల్లరి పెట్టడు కదా...

అదిగో ఇటే వస్తున్నాడు. తను వంటరిగా వుందన్ని పలకరించాలని వస్తున్నాడు. ఏలా...ఏలా...

గుమ్మంలో నిలబడ్డాడు.

లోపలికి వెళ్లిపోవా అనుకుంది. మరి రజని...? ఇల్లు తెలియదు.వెతుక్కుంటూ వస్తే మరీ లలశ్యం అవుతుంది. ఇలాగే గుమ్మంలో నుంచుని చూస్తే ఆమె కనబడవచ్చు. ఇక్కడే నిలబడితే మంచిది— అనుకుంది.

మరి ఈ త్రాష్ముడో? ఎదురుగా, దగ్గరగా, ఎంత నిస్సంకోచంగా నిలబడ్డాడు!

'ఏయ్ ... అబ్బాయ్! నీకేం పనిలేదా నన్ను చూడ్డం తప్పితే ...?' అని అడిగేస్తే...?

అంత ధైర్యం తన కెక్కడిది? అక్క ఇక్కడేవుంటే ఆమె ధైర్యం చూసుకుని అలాగే అడిగేసేను కాని ... దానికి ఆకలెక్కువ...హుం ... ఆకలి ... వెధవ ఆకలి ఇదీను. రజని రాకుండా దీనికి ఆకలెలా అయ్యిందో ఏమిటో?

కళ్లజోడబ్బాయిమీద విసుగును అక్కమీద చూపించింది. తనమీద చూపించుకుంది. రజనిమీద చూపించేంతలో ఆ అబ్బాయి అందుకున్నాడు.

'ఏమండీ ... మీతో ఒక విషయం మాట్లాడాలండీ...?'

'ఎందుకు? నీతో నాకు మాట్లాడవలసిన పనిలేదు.' అని దులిపేస్తే బాగుండును. కాని నోట్లోంచి మాటరావడం లేదు. అంతగా తనని ఆరాధించే అతన్ని చూస్తే మనసు మూగవోయింది. ఏమీ అనలేక పోతోంది.

'ఏమండీ...నామీద మీకు చాలా కోపం కదండీ...?'

'అవును...చాలాకోపం...నిన్నుచూస్తేనే నాకువొళ్లు మండిపోతుంది...' అనేస్తే ఎంత బాగుండును?కాని అనలేక పోతోంది. ఏమిటో ఈ అశక్తత?

'నన్ను అపార్థం చేసుకోకండి. మిమ్మల్ని ప్రాణానికి ప్రాణంగా ప్రేమిస్తున్నాను నా ఆశల్ని కూల్చద్రోస్తే నేను బ్రతకలేను. నేనుచెప్పేది విని నన్ను అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి.'

తుపాకి నుంచి వెలువడే బుల్లెట్లలా గడగడా వచ్చేశాయి అతని నోటినుంచి మాటలు. ఎన్నిసార్లు వల్లించుకున్నాడో ఏమో!

'అయింది. అనుకున్నంతా అయింది. ఇతను నన్ను ప్రేమిస్తున్నాడు. ఓ శుభ

ఏ మయినా ఇలాంటి విపత్తును ఎదుర్కోనాలని వూహిస్తూనే వున్నాను. నేనూ ప్రేమిస్తున్నానని చెప్పేవరకూ కదిలేలా లేదు. ప్రేమ జాడ్యంతో బాధపడుతున్నాడని నేనెప్పుడో గ్రహించాను. అందమైన ఆడపిల్ల కనిపిస్తే చాలు ... ప్రేమ పాఠాలూ వినిపిస్తాడు. ఆశలు కూలిపోతే బ్రతక లేదట...బ్రతక లేదు ... వట్టి దగుల్బాజీ మాటలు...'

'మీ నాన్నగారు అమ్మగారు వూళ్ళో లేరు. మీ అక్కయ్య తోవలున్నారనుకుంటాను. మీతో రెండు నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పించండి.' అంటూ మరీ దగ్గరగా వచ్చాడతను.

'నాతో మీరేం మాటాడనక్కరలేదు. ఎవరన్నా చూస్తే చాలా గొడవవుతుంది. వెళ్ళండి. వెళ్ళండిక్కణ్ణుంచి.' అంది ధైర్యం చేసి.

'నే చెప్పేది వినండి. నన్నర్థం చేసుకోండి. ప్లీజ్...మీ కోసం...ఈ అవకాశం కోసం ఎంతకాలంనుంచో ఎదురుచూస్తున్నాను. ఈనాటికి చిక్కింది. నన్ను చెప్పనివ్వండి...ప్లీస్...'

'నువ్వు నాకోసం ఎదురుచూస్తున్నట్టు తెలుసులే. నువ్వు నేసే వేషాలన్నీ నాకు తెలుసు. నీ విషయం నాన్నారితో చెప్పాలనుకుంటున్నాను కూడాను.'— అని చెప్పాలనుకుంది.

కాని, 'అవును. అలా కూడ్డంతో మీ ఉద్దేశ్యమేమిటి ?' అని మాత్రం అనగల్గింది.

'నేను మిమ్మల్ని ఆరాధిస్తున్నాను మిమ్మల్ని చూడలేకపోతే నేను పడే బాధ మీకు అర్థంకాదు. మీరు నన్ను అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి. మీ రిప్పుడు ఎవరికోసం ఎదురుచూస్తున్నారో నాకు తెలుసు...నేను...నేను...'

'నేను ఎవరికోసం ఎదురుచూస్తున్నా, మీ కోసం మాత్రం కాదు ... మీరు వెళ్ళొచ్చు...'

'నాకోసం మీరు ఎదురుచూడడంలేదు. చూడరు కూడాను. అదే నా బాధ. మీరు రజనికోసం ఎదురుచూస్తున్నారు. ఇది మాత్రం నిజం...'

ఆ మాటతో అవాక్కయి చూసింది పరోజ. ప్రాణంలేనట్టు నిలబడిపోయింది.

'తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్' వార్త
వాడుకగా వస్తోంది

మీ శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రేప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రేప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో కుట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్ళు వచ్చునప్పటి ఇబ్బందులు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.

సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రేప్ వాటర్
తెలివైన తల్లులు
నంద ఏళ్లకు మించి
వాడుచున్నారు.

AT. 30 TL

వక్కపొడి కాదు
వాసూస్
పరిమళ వక్కపొడి
అని అడగండి

Dr. Vasu Products,
Hyderabad—27

సువార్త వాణి

ప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలపై రేడియో ప్రోగ్రాములు

19 మీటరు బ్యాండ్‌మీద రాత్రి 7-15గం లకు వినవచ్చును

11—10—1968
కమలా నెహ్రూ

28—10—1968
గుటూరి ప్రకాశం పంతులు

వాణి, పోస్టుబాక్స్ - 379,
జయవాడ-2.

సువార్త వాణి

రు. 2790/- వరకు
సంపాదించండి.

పెట్టుబడి లేకుండా మా కో—ఆపరేటివ్ స్కీముప్రకారము 3 నెలలలోగా సంపాదించండి. వివరములకు వ్రాయండి.

M. M. C. SCHEME (WAP)
5A, Ansari Road, Delhi-6.

మనసులో మనసు

గుండె గుబగుబలాడింది. కాస్సేపటికి తేరుకుని,

'నీకు...ఎలా...ఎలా...ఎలా తెలుసు?'

గొంతు బొంగురుపోయింది. నిలువెల్లా వణికింది. ఇంతటి సత్యాన్ని అతను ఎలా గ్రహించగల్గాడా? అని ఆశ్చర్యపోయింది.

'నాకు తెలుసు. మీరు రజనిని చూడలేరు...'

'ఎందుకు చూడలేను ... చూస్తాను. ఇవ్వాళ వస్తున్నట్టు నాకు ఉత్తరం రాసింది వస్తుంది. నేను చూస్తాను. ఆ సంగతి నీకు అనవసరం''

'మీ నమ్మకాన్ని మెచ్చుకుంటున్నాను. వచ్చినవాళ్లతో మనసిచ్చి మాట్లాడండి చాలు. రానివాళ్లకోసం ఎందుకు ఎదురు చూస్తారు?'

'మిస్టర్ ... నువు అధిక ప్రసంగం చేస్తున్నావు. వెంటనే గుమ్మందిగు. లేదా అక్కయ్యని పిలవాల్సి వస్తుంది...'

'మీరు నన్ను నా ప్రేమని అర్థం చేసుకోలేక పోతున్నారు. చేసుకోలేరేమో...!'

అతని కంఠం వణికింది. కళ్లలో స్రవించిన నీళ్లు వేలితో తుడుచుకున్నాడు.

కరిగిపోతున్న హృదయాన్ని అదుపులో పెట్టుకుంది సరోజ.

'మీరు వెళ్లండి ... ప్లీస్ ... తర్వాత మాట్లాడుకుందాం. వో మిత్రురాలి కోసం ఎదురు చూస్తున్నాను...'

'ఆ మిత్రురాల్ని నేనే. నా పేరు రజనీకాంత్...మిమ్మల్ని నమ్ముకున్నవాణ్ని. నే నెంత గాఢంగా ప్రేమించి మీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపానో అర్థం చేసుకోండి ప్లీస్...' ఒక్క గుక్కలో అనేశాడు గబ గబా.

నిలువుగా కంపించి పోయింది సరోజ. ఆమెకి వాస్తవమేదో, అవాస్తవమేదో తెలియలేదు. భంగపాటు సామాన్యమైనదిగా ఆమెకి కనిపించలేదు. అవమానం, ఉక్రోషం ఆమెని వశం తప్పించాయి.

'దొంగ...'

'... ... ...'

'దొంగ...పుత్తరాలు...'

'... ... ...'

'దొంగ పేర్లు...'

'... ... ...'

'దొంగ ఫోటోలు...'

'... ... ...'

అంటూ చేతి కందుబాటులో వున్న అతని ముఖాన్ని కందగడ్డలా చేసి, నొప్పెట్టిన చేతులతో, దెబ్బతిన్న గుండెతో, శక్తిని కోల్పోయి కుర్చీలోకి వొరిగిపోయింది.

'ఎందుకిలా అయ్యింది? ఎందుకిలా అయ్యింది?'

ఇవే ఆమె ప్రశ్నలు. ఆమెని మింగివేసే ప్రశ్నలు.

అతను చాలా సేపటివరకు అలానే నిశ్చలంగా నిలబడ్డాడు. ఆమె చేతి దెబ్బలు అతనికి బాధనిపించలేదేమో! లేక అందుకు సిద్ధమయ్యే వచ్చాడో?...మరి.

'నేను రేపటి ఎరకు వుంటాను ... మీ నిర్ణయం చెప్పండి...నాలుగో వీధిలో—మీరు కాలేజీకి వెళ్లే దారిలోనే మా యిల్లు. హైద్రాబాదులో చదువుకుంటున్నాను.' అంటూ వెనుదిరిగి వడివడిగా నడిచి వెళ్లిపోయాడు.

'ఏమిటే...గట్టిగా అరుస్తున్నావ్...?' అంటూ చేతులు తుడుచుకుంటూ వచ్చింది విశాల.

విశాల జరిగిందంతా చాటుగా చూసింది గనక ఆమె క్రోధంతో ఉడికిపోయింది.

'ఇలాంటిదేదో జరుగుతుందని నేను వూహిస్తూనే వున్నాను. అలానే అయింది. జాలాయి వెధవలు. మంచీచెడ్డా తెలియదు. చూడు...ఎన్ని ఆశలు పెట్టుకున్నావ్ ... ఇప్పుడేమయింది? నా మనసే ఎంతో ఇదిగా వుంది ... అదే నేనయితే నాన్నారితోచెప్పి చితక తన్నించేదాన్ని...రోగ్...'

'అక్కయ్యా...' అంది రుద్ధకంఠంతో సరోజ.

'నేను రజనీకాంత్‌ని పెళ్లిచేసుకుంటానే ... ఇందుకు నువ్వు సహాయం చేస్తావు కదూ...' అంది ఆమె వాళ్లో తలదాచుకుంటూ.

అర్థం కాని విశాల ఆశ్చర్యంగా చూస్తూ ఆమె తలని సవరించింది. ●